నియోజకవర్గ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే మందుల సామేల్

కేతిరెడ్డి కాల్వను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

తుంగతుర్తి, సెప్టెంబర్ 10 : నియోజవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండలంలోని గొట్టిపర్తి గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న కేతిరెడ్డి కాల్వ, గుండ్ల కాల్వలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో వర్షాలకు దెబ్బతిన్న కాల్వలు, కుంటలు, చెరువు కుంటలను మరమ్మతతుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారిస్తానని తెలిపారు. అనంతరం జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి టీచర్ల కొరత ఉందని తెలపడంతో విద్యా వలంటీర్లను నియమించి విద్యార్థులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. మండలంలోని వెంపటి గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, పార్టీ మండలాధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, చిలుకల వెంకన్న, చింతకుంట్ల వెంకన్న, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, కోతి యాకయ్య పాల్గొన్నారు.

యువత డ్రగ్స్‌కు బానిసలు కావొద్దు

- ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

సూర్యాపేట : విద్యార్థుల అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

సూర్యాపేటఅర్బన్, సెప్టెంబర్ 10 : దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని వారు డ్రగ్స్‌కు బానిసలు కావొద్దని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ సూచించారు. స్థానిక ఎస్వీ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో మంగళవారం డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా అన్ని కళాశాలల్లో యాంటీ డ్రగ్ టీమ్స్ ఏర్పాటు చేశామని, విద్యాసంస్థల్లో ఈ టీమ్స్ డ్రగ్స్ నిర్మూలనకు పని చేస్తూ అధికారులకు సమాచారం అందించాలన్నారు. డ్రగ్స్ వినియోగంతో శరీరంలో శక్తి తగ్గుతుందని, మంచి భవిష్యత్తును కోల్పోతారని సమాజంలో చెడ్డ పేరు వస్తుందన్నారు. గంజాయి, కొకైన్, హెరాయిన్ వంటి మాదక ద్రవ్యాల పట్ల సర్వం కోల్పోతామని అన్నారు. డ్రగ్స్‌కు అలవాటు పడిన వారి సమాచారం ఇస్తే వారికి కౌన్సెలింగ్ ఇచ్చి మార్పునకు కృషి చేస్తామన్నారు. అపరిచిత వ్యక్తులు ఫోన్‌లో సంప్రదిస్తే వ్యక్తిగత సమాచారం చెప్పవద్దని ఎస్పీ కోరారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పోలీసు కళాబృందం డ్రగ్స్ నిర్మూలన, సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఎస్పీ రవి, సీఐ రాజశేఖర్, ఎస్వీ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు రమేశ్, ఎస్ఐలు, విద్యార్థులు ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కు అందజేత

బొడ్రాయిబజార్ : జిల్లా ఆర్మూడ్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న రాములు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన కుటుంబానికి పోలీసు చేయూత పథకం ద్వారా మంజూరైన రూ. 2లక్షల చెక్కును పోలీసు కార్యాలయంలో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మంగళవారం పోలీస్ కార్యాలయంలో అందజేశారు. ఏఓ మంజుభార్గవి, పోలీసు సంఘం అధ్యక్షుడు రామచందర్‌గౌడ్, ఆర్ఎస్ఐ సాయిరాం, సంఘం సభ్యులు ఉన్నారు.

గణేశ్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేయాలి

- ఆర్డీఓ వేణుమాధవరావు, డీఎస్పీ రవి

సూర్యాపేట సద్దుల చెరువు వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న అధికారులు

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 10 : సూర్యాపేట పట్టణంలో ఈనెల 16న నిర్వహించే గణేశ్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేయాలని ఆర్డీఓ వేణు మాధవరావు, డీఎస్పీ రవి, మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ సూచించారు. నిమజ్జనోత్సవానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయాల్సిన ఏర్పాట్లను మంగళవారం స్థానిక సద్దుల చెరువు మినీ ట్యాంక్‌బండ్‌పై వారు పరిశీలించి మాట్లాడారు. జిల్లా కేంద్రంలో 400ల విగ్రహాల వరకు ఉండడంతో మూడు పెద్ద క్రేన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శోభాయాత్రకు సంబంధించిన రూట్ మ్యాప్‌ను కూడా సిద్ధం చేసినట్లు చెప్పారు. నిమజ్జనం సందర్భంగా రోడ్లపై గుండలను పూడ్చడం, లైటింగ్ ఏర్పాటు చేయడం, చెరువు ఆవరణలో రెడ్ మిక్స్ పోయడంతో పాటు ఎలాంటి అపశృతులు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఆ యా శాఖల అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్యాంసుందర్, పట్టణ సీఐ రాజశేఖర్, ఇరిగేషన్ డీఈ రమేశ్, ఏఈ పాండు, వర్క్ ఇన్‌స్పెక్టర్ బాలాజీనాయక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, ఉత్సవ కమిటీ సభ్యుడు రంగరాజు రుక్మారావు అధికారులు పాల్గొన్నారు.

చింతలపాలెంలో ఏర్పాట్ల పరిశీలన

చింతలపాలెం : మండలంలోని బుగ్గమాధవరం ఘాట్‌ను తాసీల్దార్ సురేందర్ రెడ్డితో కలిసి మంగళవారం ఎంపీడీఓ భూపాల్‌రెడ్డి, ఎస్ఐ సైదిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేశ్ నిమజ్జనానికి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా శాంతియుతంగా జరుపుకోవాలని, అధికారులకు సహకరించాలని తెలిపారు.

నవరాత్రోవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

- కోదాడ రూరల్ సీఐ రజితారెడ్డి

మేళ్లచెర్వు : గణేశ్ నవరాత్రోవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని కోదాడ రూరల్ సీఐ రజితారెడ్డి సూచించారు. మండల కేంద్రంలో మంగళవారంఉత్సవ కమిటీల సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. నిమజ్జన ఊరేగింపులో డీజేలు వాడరాదని, పటాకులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. సమావేశంలో తాసీల్దార్ జ్యోతి, ఎస్ఐ పరమేశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

ఒరిజినల్ లింకు డాక్యుమెంట్ పోయినది
మైనంపాటి రమ్య W/o. ప్రదీప్ రెడ్డి, R/o. బ్రాహ్మణ కళ్యాణమండపం దగ్గర, శ్రీరాంనగర్, సూర్యాపేట Town & Dist. అను నాయొక్క ఒరిజినల్ లింకుడాక్యుమెంట్ (నెం.1012/2003) శ్రీరాంనగర్ నుండి కొత్త బస్టాండ్, సూర్యాపేట బైక్ పైన ప్రయాణిస్తుండగా పోయింది. దొరికినవారు సంప్రు॥ 9666657412

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331762

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | హుజూర్‌నగర్: 9182777638

చాకలి ఐలమ్మ పోరాటం నేటి యువతకు ఆదర్శం

- కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్
- జిల్లా వ్యాప్తంగా ఐలమ్మకు నివాళి

సూర్యాపేట :కలెక్టరేట్‌లో ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవర్, అధికారులు

సూర్యాపేట, సెప్టెంబర్ 10 : నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం సాగించిన చాకలి ఐలమ్మ జీవితం నేటి యువతకు ఆదర్శమని కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. మందిరంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా కొనసాగించటానికి అందరు కృషి చేయాలన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ చరిత్రగా నిలిచిపోయిందన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారిని అనసూయ, డీటీఓ రవికుమార్, డీడబ్ల్యూఓ నర్సింహరావు, డీఈవో అశోక్, సంక్షేమ అధికారులు లత, శంకర్, టీఎన్‌జీఓ నాయకులు దున్న శ్యాం, నాయకులు సట్టు నాగయ్య, అచ్చయ్య, సైదులు, పద్మ, యాకలక్ష్మి, నిర్మల, శైలజ పాల్గొన్నారు.

సూర్యాపేట : కొత్త బస్టాండ్ వద్ద ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఐఎంఎల్ మాస్‌లైన్ నాయకులు

తుంగతుర్తి : చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుజ్జ యుగేంధర్‌రావు, మండలాధ్యక్షుడు తాటికొండ నీతయ్య, నాయకులు

సూర్యాపేట : సీపీఎం కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆ పార్టీ నాయకులు

నేరేడుచర్ల : ఐలమ్మ ఫ్లెక్సీ వద్ద నివాళులర్పిస్తున్న మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేశ్ రెడ్డి, నాయకులు

హుజూర్‌నగర్: చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

అర్వపల్లి : కొమ్మాలలో ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న రజక సంఘం సభ్యులు

వేప చెట్టు నుంచి కల్లు

చివ్వెంల మండలం బద్యాతండాలో 15 రోజులుగా వేప చెట్టు నుంచి కల్లు కారుతున్నది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తండాలోని బానోతు బికారు ఇంటి ఆవరణలో ఉన్న ఓ వేప చెట్టుకు ఉన్న కొమ్మ రంధ్రం నుంచి కారుతుండడంతో స్థానికులు గుంపులు, గుంపులుగా వచ్చి పట్టుకొని వెళ్తున్నారు. వేప కల్లు ఆరోగ్యానికి మంచిదని వృద్ధులు చెబుతున్నారు.
– చివ్వెంల,సెప్టెంబర్ 10

బద్యాతండాలో వేప చెట్టునుంచి కల్లు సేకరిస్తున్న తండా వాసులు

విఘ్నేశ్వరుడికి మాజీ ఎమ్మెల్యే కిశోర్ పూజలు


తిరుమలగిరి : పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్

తిరుమలగిరి / తుంగతుర్తి, సెప్టెంబర్ 10 : గణేశ్ నవరాత్రోవాల్లో భాగంగా తిరుమలగిరి మున్సిపాలిటి పరిధిలోని అంబేద్కర్ నగర్ ,ఆదర్శనగర్ కాలనీ, తెలంగాణ చౌరస్తా, తుంగతుర్తి ఎస్సీ కాలనీలో జాంబవంత యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాల వద్ద మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సతీశ్‌కుమార్, నాయకులు శోభన్‌బాబు, భాస్కర్, బెడద కర్ణాకర్, శ్రీధర్, రమేశ్, నరేశ్ పాల్గొన్నారు. తుంగతుర్తిలో యువజన సంఘం సభ్యులు మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కు పటాకులు క కాలుస్తూ ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్‌రావు, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ నీతయ్య, గుండగాని రాములుగౌడ్, దొంగరి శ్రీనివాస్, తునికి సాయిలు, మాజీ ఎంపీటీసీ చెరుకు సృజనాపరమేశ్, గునిగంటి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ :త బీపోత్సవం

- హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ పట్టణంలోని సాయిప్రభాత్‌నగర్‌లో ఏర్పాటు గణేశ్ విగ్రహం వద్ద దీపోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వీర్లపాటి గాయత్రీభాస్కర్ , దోసపాటి కృష్ణమూర్తి శోభ, గజ్జి ప్రభాకర్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థుల పూర్తి వివరాలు నమోదు చేయాలి : ఎంఈఓ

నూతనకల్, సెప్టెంబర్ 10: మండలంలోని నూతనకల్, మద్దిరాలలోని వివిధ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల పూర్తి వివరాలను యూడైస్ ప్లస్‌లో నమోదు చేయాలని ఎంఈఓ రాములునాయక్ తెలిపారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉమ్మడి మండలంలోని ప్రధానోపాధ్యాయులకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలలో చేరిన విద్యార్థులతోపాటు గతంలో చేరిన విద్యార్థుల వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. పాఠశాలలో నమోదు చేసిన వివరాల డేటాను పట్టే కేంద్రం ప్రభుత్వం పాఠశాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తుందని ఆయన అన్నారు. ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

రైతుకు గుండెపోటు.. సీపీఆర్ చేసి కాపాడిన యువకుడు

చింతలపాలెం, సెప్టెంబర్ 10 : గుండెపోటు వచ్చిన వ్యక్తికి ఓ యువకుడు సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడాడు. ఈ ఘటన మండలం దొండపాడు గ్రామంలో మంగళవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. దొండపాడు గ్రామానికి చెందిన అన్నపురెడ్డి గోవిందరెడ్డి రైతు ఉదయం గ్రామ సమీపంలో ఉన్న ఎస్‌బీఐ బ్యాంక్‌లో పని చూసుకొని బైక్‌పై తిరుగు ప్రయాణమయ్యాడు. ఈ క్రమంలో గుండెపోటు రావడంతో బైక్ పై నుంచి కింద పడిపోయాడు. అదే సమయంలో గ్రామానికి చెందిన డేరంగుల భాగ్యరాజు అటుగా వెళ్తూ గోవిందరెడ్డిని చూసి ఆగాడు. వెంటనే గోవిందరెడ్డికి సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడాడు. అనంతరం స్థానిక జువారీ పరిశ్రమ దవాఖానలో చేర్పించారు. అక్కడ కూడా పల్స్ అందక పోవడంతో సీపీఆర్ చేసి మెరుగైన వైద్యం కోసం కోదాడ ఆసుపత్రికి తరలించారు. గోవిందరెడ్డి ఆరోగ్య పరిస్థితి మెరుగ్గా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

గోవిందరెడ్డికి సీపీఆర్ చేస్తున్న భాగ్యరాజు

గుండెపోటుతో జర్నలిస్టు మృతి

శ్రీనివాసరెడ్డి (ఫైల్)

మునుగాల, సెప్టెంబర్ 10 : మండల కేంద్రానికి చెందిన జర్నలిస్టు గాయం శ్రీనివాసరెడ్డి(45) మంగళవారం తెల్లవారు జామున ఛాతీ నొప్పితో తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తె ఉన్నారు. మండలానికి చెం దిన వివిధ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు మృతదేహాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులకు తప్రగాఢ సానుభూతి తెలిపారు. వివిధ పత్రికల్లో రిపోర్టర్‌గా విధులు నిర్వహించారు.

పెట్రోల్‌లో నీళ్లు కలిశాయని ఆందోళన

చింతలపాలెం, సెప్టెంబర్ 10 : మండల కేంద్రంలోని మేళ్లచెర్వు రోడ్డులో ఉన్న పెట్రోల్ పోయించుకున్న వినియోగదారుడికి అందులో నీళ్లు రావడంతో స్థానికులు ఆందోళనకు దిగారు. పెట్రోల్‌లో నీళ్లు కలిస్తే వాహనాలు దెబ్బతింటాయని, ఇలా మోసం చేయడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. బంక్ యజమానితో మాట్లాడే ప్ర యత్నం చేయగా అందుబాటులో రాలేదు. బంక్‌లో ఆపరేటర్లు బంక్‌ను బంద్ చేసుకొని వెళ్లిపోయే వరకు అక్కడే వినియోగదారులు కొంతసేపు నిరసన వ్యక్తం చేశారు.

వాగు ఒడ్డుకు మొసలి

చింతలపాలెం, సెప్టెంబర్ 10 : గుడిమల్కాపురం గ్రామంలో బ్రిడ్జి వాగులో ఒడ్డున మంగళవారం మొసలి ప్రత్యక్షమైంది. స్థానికులు గమనించి వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదలకు మొసళ్లు వాగులోకి చేరి ఉంటాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు. స్థానికులు ఎవరూ వాగు వైపు వెళ్లవద్దని సూచించారు.

12, 18 తేదీల్లో ఎంజీయూలో పీహెచ్‌డీ ఇంటర్వ్యూలు

రామగిరి, సెప్టెంబర్ 10: మహాత్మాగాంధీ యూనివర్సిటీ నిర్వహించిన పీహెచ్‌డీ ఎంట్రెన్స్ పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ప్రొఫెసర్ ఆకుల రవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12న బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ అభ్యర్థులకు, 18న కామర్స్ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు ఉంటాయని పేర్కొన్నారు. మిగిలిన సబ్జెక్టుల వారికి త్వరలో తేదీలు ప్రకటిస్తామని తెలిపారు. ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో పాటు నెట్, సెట్, ఇతర అర్హత పత్రాలను వెంట తీసుకు రావాలని సూచించారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి పరామర్శ

కట్టంగూర్, సెప్టెంబర్ 10 : మండలంలోని అయిటిపాముల గ్రామానికి చెందిన గండమల్ల మధు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బొల్లేపల్లి గ్రామానికి చెందిన ఎర్ర బక్కయ్య, మల్లారం గ్రామానికి చెందిన రాంబాబు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మంగళవారం బాధిత కుటుంబాలను వేర్వేరుగా పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ తరాల బలరాములు, మాజీ సర్పంచ్ దాసరి సంజయ్‌కుమార్, నాయకులు పెద్ది మల్లేశ్, బెల్లి సుధాకర్ ఉన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణరెడ్డి, పాల్గొన్న ఎస్పీ, అధికారులు

గ్రామ పరిపాలన పద్ధతి ప్రకారం జరుగాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ నారాయణరెడ్డి

నల్లగొండ, సెప్టెంబర్ 10:గ్రామ పరిపాలన పద్ధతి ప్రకారం జరుగాలని, ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని కలెక్టర్ నారాయణరెడ్డి హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి ఆయా మండలాల అధికారులు, సిబ్బందితో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పీ శరత్ చంద్రతో కలిసి మాట్లాడారు. అన్ని గ్రామాల్లో, పట్టణాల్లో వినాయక నిమజ్జన ఏర్పాట్లు ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షించాలన్నారు. ఆర్డీఓలు, డీఎస్పీల సహకారంతో కావాల్సిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్యంపై రాజీ ప్రసక్తే లేదని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండల ప్రత్యేకాధికారులు గ్రామాల్లో పర్యటించి అన్ని అంశాలను పరిశీలించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా నాటిన మొరకరలే బతికేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చిట్యాలలో ఉపాధ్యాయుల మధ్య సఖ్యత లేకపోవటంతో హెచ్ఎంకు మెమో జారీ చేయాలని డీఈఓను ఆదేశించారు. చందంపేట మండలం పోలేపల్లి పంచాయతీ కార్యదర్శి అందుబాటులో లేనందున సస్పెండ్ చేయాలని, ఎంపీడీఓ, ఎంపీఓల పర్యవేక్షణ కొరవడినందున వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డీపీఓ, జడ్పీ సీఈఓలను ఆదేశించారు. అవెన్యూ ప్లాంటేషన్ సరిగ్గా లేనందున వేములపల్లి ఎంపీడీఓ, ఎంపీఓలకు కూడా నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. ఎస్పీ శరత్‌చంద్ర మాట్లాడుతూ గణేశ్ నిమజ్జనం జరిగే ప్రాంతాలను ఆర్డీఓ, డీఎస్పీలు సందర్శించి తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు పూర్ణచంద్ర, శ్రీనివాస్, ఔపాల్గొన్నారు.

గ్రంథాలయంలో వసతులు కల్పిస్తాం

రామగిరి : జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పాఠకులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అవసరమైన ఏర్పాట్లు చేస్తామని కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టర్ గ్రంథాలయాన్ని తనిఖీ చేశారు. వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

శివాలయంలో దేవాదాయశాఖ ఎస్ఈ పూజలు

శంభు లింగేశ్వర ఆలయ పరిసరాలను పరిశీలిస్తున్న దేవాదాయశాఖ ఎస్ఈ కనకదుర్గాప్రసాద్

మేళ్లచెర్వు, సెప్టెంబర్ 10 : స్థానిక స్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయాన్ని దేవాదాయ శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ కనకదుర్గాప్రసాద్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ శంభిరెడ్డి, ఈఓ కొండారెడ్డి ఎస్ఈని స్వామివారి శేషవస్త్రంతో సత్కరించారు. అర్చకులు విష్ణువర్ధన్‌శర్మ, ధనుంజయ శర్మలు ఆలయ విశిష్టతను వివరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ దక్షిణ రాజగోపుర నిర్మాణానికి పలు సూచనలు చేశారు. ఆలయ అధికారులు, అభివృద్ధి కమిటీ సభ్యులు ఆయన వెంట ఉన్నారు.

45వ వార్డులో కుక్కల పట్టివేత

వార్డులో కుక్కలను పట్టిస్తున్న కౌన్సిలర్ గండూరి పావనీకృపాకర్

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 10 : జిల్లా కేంద్రంలోని 45వ వార్డులో కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ వీధి కుక్కలను పట్టించారు. కొద్ది రోజులుగా వార్డులో పిచ్చి కుక్కలు స్వైర విహారం చేస్తుండడంతో ప్రజలు కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లారు వెంటనే మున్సిపల్ అధికారులతో మాట్లాడి కుక్కలను పట్టించారు. ఈ కార్యక్రమంలో జవాను వెంకన్న, ఇస్మాయిల్, మహేష్, భిక్షం, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

డీ-40 మైనర్ కాల్వకు గండి

కాల్వకు గండి పడడంతో పొలాల్లో నిలిచిన నీరు

తిప్పర్తి, సెప్టెంబర్10 : మండలంలోని ఎర్రగడ్డలగూడెం గ్రామ శివారులో డీ40-11/ఎల్ మైనర్ కాల్వకు మంగళవారం గండి పడింది. దాంతో పంట పొలాల నుంచి నీరు వెళ్తుండడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న ఇరిగేషన్ ఏఈ శివప్రసాద్ గండి పడిన ప్రదేశాన్ని పరిశీలించారు. కాల్వ కింది రైతులు స్థాయికి మించి గేటును లేపడంతో కాల్వ ఓవర్‌ఫ్లో కారణంగా పాక్షికంగా గండి పడిందన్నారు. నీటిని నిలిపివేసి మరమ్మతు చేస్తున్నట్లు చెప్పారు. పనులు పూర్తయిన తర్వాత నీటిని విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు.

పారిశుధ్య సమస్యను పరిష్కరించాలని వినతి

మున్సిపల్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోదాడ, సెప్టెంబర్ 10 : ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల పట్టణంలోని వీధులు, పారిశుధ్య సమస్య ఏర్పడిందని, ప్రజలు విషజ్వరాల బారిన పడుతున్నారని తక్షణమే పారిశుధ్య సమస్యను పరిష్కారించాలని కోరుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. వీధులన్నీ బురదమయయ్యాయని బ్లీచింగ్ చల్లడంతో పాటు రోగాలు ప్రబలకుండా మందు పిచికారీ చేయాలని డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని వినిపత్రంలో కోరారు. కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షుడు ఎస్‌కే నయీమ్, కర్ల సుందర్రావు, శ్రీనివాస రావు, చలిగంటి వెంకట్, అబ్బో ఆరీఫ్, ఖాలీమ్, రాజేశ్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు యడవెల్లి విద్యార్థి

నల్లగొండ సిటీ, సెప్టెంబర్ 10 : కనగల్ మండలం జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల విద్యార్థి కె.కార్తీక్ రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికై